# CIET Students Bags Prizes at ANU Intercollegiate Committee



Department of Computer Science and Engineering Students of **CIET**
**M.MAHESH KUMAR Bags 1st Prize in BODY BUILDING and L.Chiranjeevi Bags 3rd Prize in Weight Lifting at ANU Intercollegiate Committee**

Paper clips:

ఈనాడు



విద్యార్థులను అభినందిస్తున్న ఆంజనేయులు, సురేష్ బాబు

## క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**లాం(తాడికొండ):** ఇటీవల ఏఎన్‌యూలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో తమ కళాశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపల్ పి సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థి మహేష్ కుమార్ ఏఎన్‌యూ స్థాయి బెస్ట్ ఫిజిక్ పోటీలలో ప్రథమ, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఎల్ చిరంజీవి ద్వితీయ స్థానాలు సాధించారని తెలిపారు చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు, ప్రిన్సిపల్ సురేష్ బాబు, డైరెక్టర్ వినయ్ కుమార్, సీఎస్ఈ విభాగాధిపతి కిరణ్ కుమార్‌లు అభినందించారు

సాక్షి

## క్రీడల్లో 'చలపతి' విద్యార్థుల ప్రతిభ

గుంటూరు ఎడ్యుకేషన్ : ఏఎన్‌యూలో ఇటీవల జరిగిన క్రీడాపోటీల్లో చలపతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్‌బాబు తెలిపారు. తాడికొండ మండలం లాంలోని కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బెస్ట్ ఫిజిక్ విభాగంలో సీఎస్ఈ ద్వితీయ సంవత్సర విద్యార్థి ఎం.మహేష్ కుమార్ ప్రథమ స్థానం, వెయిట్ లిఫ్టింగ్‌లో ఎల్.చిరంజీవి తృతీయ స్థానంలో నిలిచారని వివరించారు. చలపతి విద్యాసంస్థల అధినేత వైవీ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు చలపతి కళాశాలలో స్పోర్ట్ కార్నివాల్-2016 నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్ డి. వినయ్‌కుమార్, సీఎస్ఈ విభాగాధిపతి కె. కిరణ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.



విద్యార్థులతో వైవీ ఆంజనేయులు, సురేష్‌బాబు, వినయ్‌కుమార్